# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 209 | వరంగల్ | శనివారం, 09 మే 2026 | పేజీలు : 02




## తమ్ముడిని పెళ్లి చేసుకున్న అక్క

**పాలకుర్తి వాణి, కర్ణాటక :** రక్త సంబంధం మరచి అక్కాతమ్ముళ్లు పెళ్లి చేసుకున్న ఘటన కర్ణాటకలో కలకలం రేపింది. మూడేళ్లుగా ప్రేమించుకుంటున్న చిక్కబళ్లాపూర్కు చెందిన శశికళ, ప్రవీణ్ తల్లులు సొంత అక్కాతమ్ముడు. శశికళకు వేరొకరితో పెళ్లి నిశ్చయమవడంతో.. ప్రవీణ్ పరారై వివాహం చేసుకుంది. రక్షణ కోసం ఆ జంట పోలీసులను ఆశ్రయించింది. తల్లిదండ్రులు ఎంత చెప్పినా.. శశికళ మాత్రం భర్తతోనే ఉంటానని చెప్పింది.



# అవమానాలకు ఇక విముక్తి

## విముక్తి పొందిన దొమ్మర, పిచ్చకుంట్ల కులాలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** 'దొమ్మర' కులం పేరు ఇక 'గడ వంశీయ'గా మార్పు.. 'పిచ్చకుంట్ల' అనే పదాన్ని తొలగించి 'వంశ రాజ్‌గా మార్పు' నిర్ణయించారు. "శూద్ర కులం" అనే పదాన్ని తొలగించి "తమ్మలి (బ్రాహ్మణేతర)" గా మార్పు చేశారు. బీసీ జాబితాలో ఉన్నా ఇన్నాళ్లు కులం పేరును చెప్పుకునేందుకు దొమ్మర, పిచ్చకుంట్ల కులస్తులు అనేక అవమానాలకు గురయ్యారు. తమ కులం పేర్లను మార్చాలని గతంలో ఎన్నో ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదు అన్నారు. దొమ్మర, పిచ్చకుంట్ల కులాల ఆవేదనను అర్థం చేసుకుని, వారి ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టినదని ఆ కులాల సంఘం నాయకుడు అన్నారు.ఈ మేరకు బీసీ కమిషన్ చేసిన సిఫార్సులకు రాష్ట్ర మంత్రి వర్గ ఆమోదం తెలిపారు.

## వావిలాలలో ఆటో బోల్తా..

### క్షతగాత్రులను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండలం వావిలాల గ్రామ పరిధిలో ఆటో బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా, పాలకుర్తి నుండి తమ కార్యక్రమాల నిమిత్తం పెద్దవంగర వెళ్తున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రమాద స్థలంలో ఆగి క్షతగాత్రులను పరామర్శించారు.గాయపడిన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని వారు తెలిపారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పండి

- ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకతకు ప్రాధాన్యం
- కేంద్రాల్లో సౌకర్యాలపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆరా



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కేంద్ర నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం జిల్లాలోని చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, వడ్ల నాణ్యత, తేమ శాతం పరీక్షలు, బస్తాల నిల్వలు, హమాలీల సేవలు, రవాణా ఏర్పాట్లు, ట్రక్ షీట్, కాంటాలు, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే రైతులకు కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలపై ఆరా తీశారు. రైతుల నుంచి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎండల దృష్ట్యా రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల ప్రకారం త్వరితగతిన కొనుగోలు చేసి, ఎటువంటి ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే లారీల ద్వారా ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ ప్రక్రియ సకాలంలో చేపట్టాలని, లారీలలో ధాన్యం బస్తాలను వేగంగా నింపి, ఓ వ్యక్తి లారీతో పాటు సంబంధిత మిల్లులకు వెళ్లి, అక్కడ అన్ లోడింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లా

**పాలకుర్తి వాణి, నర్మెట :** నర్మెట కేఎస్ ఆర్ గార్డెన్స్ లో చేర్యాల మండలం పెద్ద రాజుపేట గ్రామ సర్పంచ్ గార్నెపల్లి పద్మ కుమారుడు రాము వివాహం జరిగింది. ఈ వేడకకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ఘనంగా పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదిన వేడుకలు

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జనగాం జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పల్ల సుందరామరెడ్డికి శాలువా కప్పి రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. పేద ప్రజలకు, ప్రజా సేవలో మరింత సేవలు అందించాలని, భగవంతుడు ఆయురారోగ్యాలతో, చూడాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట మండల & గ్రామ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, యువజన నాయకులు తదితరులు ఉన్నారు.



# వానకొండయ్య గుట్టను పరిరక్షించాలి

## బీజేపీ రాష్ట్ర నాయకుడు దొంగరి మహేందర్



**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** పురాతన కాలం నాటి గుట్టలు ( క్షేత్రాలు) మైనింగ్ ముసుగులో కనుమరుగు చేస్తున్న,అధికార పాలకులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పుల మండలం లకావత్ తండా సమీపంలో గల వాణకొండయ్య గుట్టలో గల దేవాలయము ను కాపాడి హిందువుల మనోభావాలను కాపాడాలి అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వానకొండయ్య గుట్ట పై మైనింగ్ మాఫియా కన్ను పడటంతో బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో పర్మిషన్ ఇస్తే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ వ్యతిరేకించింది,అని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ,ప్రభుత్వం మళ్ళీ దానిని ప్రారంభించి హిందువులకి అన్యాయం చేస్తుంది అని అన్నారు. మన పూర్వీకుల నుండి వస్తున్న ఆధ్యాత్మిక సంపదను, హిందూ దేవుళ్ల నిలయాలైన పవిత్ర గుట్టలను మైనింగ్ పేరుతో ధ్వంసం చేయడం అత్యంత విచారకరం. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ, దేవతా మూర్తులు కొలువై ఉన్న గుట్టలను పిండి చేస్తున్న మైనింగ్ మాఫియాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మన సంస్కృతిలో గుట్టలు, కొండలు దైవస్వరూపాలు. మైనింగ్ వల్ల ఎన్నో పురాతన ఆలయాలు, శిలలు, పవిత్ర కోనేర్లు ఉనికిని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కొండలపై జరిగే పండుగలు, జాతరలకు మైనింగ్ తవ్వకాలు ఆటంకంగా మారాయని, భక్తుల మనోభావాలు తీవ్రంగా గాయపడుతున్నాయని తెలిపారు.దేవుడి ఆస్తి అయిన ప్రకృతిని ధ్వంసం చేయడం వల్ల పర్యావరణం దెబ్బతిని, గ్రామాలపై ప్రకృతి కోపం (దుష్ప్రభావాలు) పడే అవకాశం ఉందని అన్నారు. ఆలయాలు ఉన్న గుట్టల పరిధిలో మైనింగ్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు . దేవుడి మాన్యం, గుట్టలను ఆక్రమించి తవ్వకాలు జరుపుతున్న వారిని చర్యలు తీసుకోవాలని, మన వారసత్వ సంపదను, దేవుళ్ల నిలయాలను భావి తరాలకు అందించేలా రక్షణ కల్పించాలి అని కోరారు. ప్రభుత్వం స్పందించి ఈ అక్రమాలను అడ్డుకోకపోతే, భక్తులందరినీ ఏకం చేసి భారీ ఎత్తున ధర్మ పోరాటం చేస్తామని అని అన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ లో శనివారం పట్టణ కేంద్రంలోని 33/11కేవి ఘనపూర్ టౌన్ విద్యుత్ ఉపకేంద్రంతో పాటు తాటికొండ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఘనపూర్ ఆపరేషన్ ఏఈ పగిడిముంతల శంకర్ తెలిపారు,ప్రతినెల రెండో శనివారం సబ్ స్టేషన్లలో నెలవారి (మెంటనెన్స్) మరమ్మతులు చేపడుతున్న కారణంగా 33/11కేవి ఘనపూర్ టౌన్, తాటికొండ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో మూడుగంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా ఏఈ శంకర్ కోరారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341